# శ్రీ కృష్ణుని – దీపావళి

జ్యోతిష్య శాస్త్రపరంగా – దీపావళి లో ప్రధానంగా శ్రీ కృష్ణ భగవాన్ సత్యభామ, ఇరువురు కలసి నరకాసురుడు, అను రాక్షసుని వధించారు. ఈ దినమే దీపావళి గ జనులు గొప్ప ఉత్సవం జరుపుకున్నారు.

దీపావళిలో ప్రధానమైనది – నరకాసురుని వధ. భూమాత పుత్రుడు, నరకాసురుడు. నరకాసురుడు – మేష రాశికి సంకేతము. "మేష రాశి" తూర్పు దిక్కుగా, సూర్యాస్తమయ సమయాన ఉదయించి (తెల్లవారుసరికి) అస్తమిస్తుంది. మేష రాశి అస్తమించే సమయానికి, "తులా రాశి" తూర్పున క్షితిజం మీదకు వస్తుంది. స్వాతి నక్షత్ర అధి దేవత – వాయువును అధిష్టించి, నరకుని మీదకు బయలుదేరిన శ్రీ కృష్ణ దేవుడు – శ్రీ సూర్యునికి ప్రతీక. శ్రీ సత్యభామా దేవి – చంద్రునికి ప్రతీక. నరకాసురుడు అస్తమించగానే ఆకాశం అంచుల మీద "దీప ఛాయలలో ఉన్న కొన్ని నక్షత్రముల వరుసయే "కన్యా రాశి". నరకుడు అను ఈ ఉపగ్రహము, మిక్కిలి వేగంగా భూమి చుట్టూ తిరుగుతూ, భూకక్ష్యలోకి వచ్చి, వేగంగా తిరుగుతూ భూమిని ఢీకొనే ప్రమాదం ఏర్పడింది. శ్రీ కృష్ణుడు, తన ప్రజ్ఞతో దానిని భూమికి ఢీకొనకుండా, ఆకాశంలోకి పేల్చగా, ఆ ముక్కలన్నీ, అక్కడ వాతావరణం లోని రాపిడికి, అంటుకున్నవి. అవి ఆకాశం లో అనేక వెలుగులు విరజిమ్మాయి. ఆనాటి వెలుగుల జిలుగులే ఈనాటి మన దీపావళి.

నిజమునకు దీపావళి పర్వ దినము కన్యా రాశిలో ఉన్న- ఎన్నో నక్షత్రాలు, తమకు, విముక్తి కలిగించగ, ఇవి అన్నియు సూర్యుని చుట్టూ చేరినవి. ఈనాడు, దీపాలు ఎన్నో వెలిగించి, దీపావళి పర్వ దినం ఆచరించారు. సనాతన

సాంప్రదాయంలో, సంస్కృతీ ప్రకారం భారతీయులకు, అత్యంత పుణ్యప్రదమైన పర్వ దినాలు దీపావళి పర్వదినాలు.

## మొదట దీపావళి ఎప్పుడు ప్రారంభమైనది?

1. **పద్మ పురాణము:** క్షీర సాగరం మధించినపుడు, శ్రీ మహాలక్ష్మి ఉద్భవించినది. లోకములకు దీపమే తానుగ వెలుగులు విరజిమ్ముతున్న శ్రీ మహా లక్ష్మి దేవి కాంతి స్వరూపిణి. శ్రీ మహా లక్ష్మికి 'కాంతి' దీప కాంతి. మిక్కిలి ప్రియమైనది. దేవతలు, మునులు, ఋషులు, కలసి, అనేక ఆవునేయి దీపాలు వెలిగించి శ్రీ మహా లక్ష్మి దేవిని, ఆ దీప కాంతులలో ఆహ్వానించారు. ఆ సందర్భంలో, దివ్యమైన మెత్తని సహజ బంగారు కమలాలు బాటలో పరచి, మొత్తం అంతా దీపాలు వెలిగించి – శ్రీ మహా మంత్ర నాదాలతో ఆహ్వానించగ అక్కడ వేల దీపాల వెలుగులతో నిండి పోయింది. శ్రీ మహా లక్ష్మీ సాక్షాత్తు – బ్రహ్మాండములను వెలిగించే పెద్ద దీపంగా ప్రకాశింప సాగినది.సరే మహా లక్ష్మీ క్షీర సాగరం నుంచి ఉద్భవించినపుడు, వేల వేల దీపాలు, దేవతలు, ఋషులు వెలిగించి ఆనాడు దీపావళి ని చేశారు. ఈ విషయం మనకు పద్మ పురాణం లో వస్తుంది. ఈ దినం ఎవరు శ్రీ మహా లక్ష్మీ దేవి కోసం, శ్రీ మహా లక్ష్మీ ధన యోగం, హోమం చేస్తే, వారికున్న దారిద్ర్యం తొలగించి, ధన యోగం ప్రసాదిస్తానని శ్రీ లక్ష్మీ దేవి అభయం ప్రసాదించినది.

   శ్రీ మహా లక్ష్మీ ని పూజించే ముఖ్య పండుగలు. వరుసగా:

   1. దీపావళి ధన త్రయోదశి; చతుర్ధశి, దీపావళి.
   2. నవరాత్రి నాటి లక్ష్మి పూజ
   3. శ్రావణ మాసం – శ్రీ వరలక్ష్మి వ్రతం

ఇందులో మొదటి శ్రేష్టమైనది, దీపావళి సందర్భంగా మొదటి దినం, శ్రీ మహా లక్ష్మీ తనను ప్రార్థించే భక్తుల ఇండ్లకు, స్వయంగ విచ్చేసే దినం, ధన త్రయోదశి. ఈ నాటి శ్రీ లక్ష్మీ హోమమునకు, శ్రీ లక్ష్మీ దేవి మిక్కిలి ప్రియురాలు అవుతుంది. సర్వ కార్యములందు విజయము, సిద్ధి ప్రసాదిస్తుంది.

పరిపూర్ణ విశ్వాసంతో చేసే ఈ హోమం తో శ్రీ మహా లక్ష్మీ దేవి “ధన యోగం” వారికి ప్రసాదిస్తుంది. శ్రీ ధన లక్ష్మీ యోగం ఇంట్లో ప్రవేశించగానే, ధనం flow ఆగిపోయినా దోషం తొలగి, ఆ ఇంట్లోకి ధనం వచ్చే విధంగా చేసేవే, దీపావళి ధన త్రయోదశి, నరక చతుర్ధశి, దీపావళి, 3 రోజుల శ్రీ మహా లక్ష్మీ ధన యోగ వ్రత – హోమములు. ఈ ధన త్రయోదశి “ధన యోగం” విశేషంగా ఎంత గొప్ప లక్ష్మీ యోగం ప్రసాదిస్తుందో చెప్పజాలము.

జపశక్తిని మేళవించి, హోమం చేయుట ద్వారా శ్రీ ధన లక్ష్మీ అనుగ్రహం పొందవచ్చును. ఈ ధన త్రయోదశి నాడు, శ్రీ మహా లక్ష్మీ మంత్రాలు జపించి, హోమాలు చేయాలి. దాని వలన కలిగే ‘యోగం’ చెప్పజాలము. ఎక్కడ మిక్కిలి, నియమ నిష్ఠలతో శ్రీ మహా లక్ష్మీ పూజ జరుగుతుందో, అక్కడ శ్రీ లక్ష్మీ దేవి అపారమైన వెలుగులతో తాండవిస్తుంది.

ధన త్రయోదశి నాడు, ఈ 3 రోజుల శ్రీ లక్ష్మీ దేవి హోమాలు, ఎంతటి సమస్యలనయినా, మనదరి చేరనివ్వకండా, కాపాడుతుంది. దీని ఫలితం వర్ణనా తీతము. వేద కాలం నుండి భారత దేశంలో, జ్యోతిష్యం నమ్మెవారు తమ దారిద్ర్య బాధ తో కష్టపడుతున్నవారు, వారి జాతకంలో భాగ్యస్థానంలో లక్ష్మీ కటాక్షం వచ్చుటకు, 3 రాత్రులు, దీపావళి సమయంలో రాత్రి సమయంలో చేయు శ్రీ మహా లక్ష్మీ హోమము గొప్ప అదృష్ట యోగము, ధన యోగము ప్రసాదిస్తుంది. శ్రీ మహా లక్ష్మీ దేవి

యొక్క మహానుగ్రహ ప్రాప్తి కలుగుతుంది. ఈ లక్ష్మి దేవి క్షీర సాగరం నుండి ఉద్భవించినపుడు, దేవతలు దీపావళి చేసి, పై వరాలు పొందారు.

**విష్ణు పురాణంలో దీపావళి:**

నృసింహ అవతారంలో, శ్రీ స్వామి వారి అనుగ్రహం పొందిన ప్రహ్లాదుడు. ఇతడి మనుమడు బలి. ఈ బలి, దేవతలను యుద్ధంలో ఓడించి దేవతల రాజ్యాన్ని ఆక్రమిస్తాడు. రాక్షసులు, అపుడు లోకంలో చాలా బాధలు కలిగిస్తూ ఉంటారు. దేవతలు శ్రీ మన్నారాయణుని శరణుపొంది, తమ రాజ్యం తమకు ప్రసాదించమని ప్రార్థిస్తారు. అపుడు శ్రీ నారాయణుడు, వామన అవతారంలో వచ్చి, అహంకరించి యున్న బలిని పాతానికి అణగ ద్రొక్కి, దేవతల వారి రాజ్యం తిరిగి ప్రసాదించారు. తిరిగి, ఇంద్రుడు దేవతలకు రాజు అయ్యారు. ఆ సమయంలో వారు, తమ రాజ్య లక్ష్మిని పొంది నందుకు ఆనందంగా దీపాలు, వేలకు వేలు వెలిగించి, ఆనందోత్సాహాలతో దీపాలి చేసుకున్నారు. ఈ సందర్భంలో, శ్రీ మహా లక్ష్మి దేవిని, శ్రీ మహా విష్ణు దేవులను పూజించారు. ఈ పర్వ దినం శ్రీ లక్ష్మి నారాయణులకు సంబంధించిన పర్వ దినంగా ఆరాధనలు చేశారు.

**శ్రీ రామాయణంలో దీపావళి:** శ్రీ రామచంద్ర భగవాన్ 14 సం. వనవాసం తర్వాత అయోధ్యకు వచ్చి, పట్టాభిషేకం చేసుకున్న సందర్భంలో, అయోధ్య లోని ప్రజలు, ఏ కార్యక్రమమునకు విచ్చేసిన వేలాది మంది ప్రజలు, ఆనందోత్సాహాలతో దీపావళిని జరుపుకొన్నారు.

**హరి వంశం:** ప్రాగ్ జ్యోతిష్ పురంలో, నరకుడు అనే రాజు ఎందరో స్త్రీ లను బంధించి వారిని అనేక బాధలకు గురి చేయ సాగాడు. స్త్రీల మాన, ప్రాణాలు హరిస్తున్న నరకుని వధించి, ఈ 16 వేల మంది స్త్రీలకు విముక్తి కలిగించాడు, శ్రీకృష్ణుడు; అపుడు అందులో ఎందరో రాజ కుమార్తెలు,

గొప్ప కుటుంబాల నుంచి వచ్చిన ఆ బాలికలు, శ్రీ కృష్ణుని శరణు పొందారు. ‘మా గృహాలకు మేము తిరిగి వెళ్ళలేము, ఇక్కడే మాకు ఒక గృహ వసతి కల్పిస్తే, జీవితాంతం, ఇక్కడే ఉండి పోతామని వేడుకున్నారు. వారు 16 వేల మంది. వీరందరికీ గృహ వసతి, జీవన వసతి కలిగించిన శ్రీకృష్ణుడు, 5 వేల సం. క్రితమే, హ్యూమన్ ట్రాఫికింగ్ ని కంట్రోల్ చేశారు. స్త్రీలకు రాక్షస బాధల నుండి రక్షించారు. వారికి స్వతంత్ర జీవితం ప్రసాదించారు. అందుకే, దక్షిణ భారతదేశంలో దీపావళికి, 3 రోజులు పర్వ దినాలుగ మిక్కిలి వైభవోపేతంగా పూజలు చేస్తారు. ఈ పూజలు, రక్షణ కోసం శ్రీ కృష్ణ భగవానుని, మరియు ధన యోగం కోసం శ్రీ మహా లక్ష్మి దేవి ని ఈ 3 రాత్రులు పూజలతో, హోమాలతో, శ్రీ ధన లక్ష్మి దేవిని సంతోషింప చేసి, అనేక వరాలు పొందే పర్వ దినాలు ఈ 3 రోజుల దీపావళి పర్వ దినాలు. అత్యంత ఆనందంతో పిల్లలు, పెద్దలు అందరూ అత్యంత ఉత్సాహంగా టపాకాయలు కాలుస్తూ, స్వీట్స్ తింటూ సంతోషంగా ఉంటారు.

**మహా భారతంలో దీపావళి:** కురు క్షేత్ర మహా సంగ్రామము పూర్తి అయి, అధర్మ వర్తనులగు వారందరు, ఈ భూమి నుండి వెళ్ళిపోయారు. ఈ దినాలు ప్రజలు – దేశానికి శుభ దినాలుగా భావించారు. ధన్ తేరస్ (ధన త్రయోదశి) నాడు శ్రీ లక్ష్మి కటాక్షం కోసం హస్తినాపురమంతా ఆనందోత్సాహాలతో దీపాలు వెలిగించారు. ధర్మం జయించింది. ధర్మరాజు పట్టాభిషిక్తుడైన శుభ దినాన, ప్రజలు రాజ్యమంతా ప్రతి యింటి ముందూ, యింటి లోపల, అనేక దీపాలతో అలంకరించారు. అందరి కళ్ళలో ఆనంద దీపాలు వెలిగాయి. రాజ్యంలో ధర్మరాజు రూపంలో ‘ధర్మ దీపం పెద్దదిగా, ప్రకాశించి ప్రజలకు నిశ్చింత, శాంతి, సంతోషం ప్రసాదించినది.

**శ్రీ కాళికా పురాణం:** శ్రీ జగన్మాత పార్వతి, శ్రీ కాళికా దేవిగా అవతారం అప్పటికప్పుడు స్వీకరించి, అనేక రాక్షస వీరులను సంహరించినది. అప్పుడు, దేవతలు, ఋషులు, మునులు ఆనందంతో, ఆ జగన్మాతను 'జ్యోతిగా' అనగా దేవినే "దీపం" గ భావించి, దీప జ్యోతి లో ఆవహింప చేసి, ఆరాధించారు. ఎప్పుడెప్పుడు ఘోర రాక్షసుల భాద తల్లి వల్ల తొలగినదో, అప్పుడు దీపాలు వెలిగించి, పండుగ చేసుకున్నారు.

దీపావళి గురించి స్కాంద పురాణంలోనూ, భవిష్య పురాణంలోనూ, నారద పురాణంలోనూ 'దీపాన్వీక' అంటూ దీపావళి ని పేర్కొన్నారు. వామన పురాణంలో – "దీప దాన మహోత్సవంగా' దీపావళి వర్ణింపబడినది. శారదోత్సవంగానూ ఇలాగ ఇంకా ఎన్నో ఎన్నో గ్రంధాలలో దీపావళి మహా వైభవంగా శుభ పర్వ దినంగా భావించి పట్టణములు, గృహాలు, ఆలయాలు దీపాలతో అలంకరించే సాంప్రదాయం యుగ యుగాల నుండి వస్తూ ఉన్నది.

శ్రీ మహా విష్ణువు దేవతలతో ఇలా తెలియ చేశారు. "మీరు లక్ష్మీ పూజ చేస్తున్నంత వరకు, లక్ష్మీ హోమం చేస్తున్నంత వరకూ, కష్టాలు మీ దరి చేరవు." అవును. ఇది పరమ సత్యం. దీపావళి సందర్భంగా ఈ 3 దినాలు ఎవరు శ్రీ మహాలక్ష్మిని పూజిస్తారో, ఎవరు శ్రీ లక్ష్మీ హోమం ఆచరిస్తారో వారిని కష్టం సమీపించలేదు. ఇది సత్యమైన వాక్యం. ఈ 3 దినాలలో శ్రీ మహా లక్ష్మిని సేవించినచో, అదృష్టం వారిని సదా వెంట నంపి సాగిపోతుంది.

**దీప ప్రాధాన్యత- ఋగ్వేదము:**

ఓం దీప మంగళ జ్యోతి నమో నమో

దీపం పరం జ్యోతి కళాది నమో నమో

తా| సకల శుభముల నిచ్చే దీపానికి, సాక్షాత్ మహాలక్ష్మి మరియు పరంజ్యోతి అయిన దీపానికి నమస్కారము.

1. సృష్టి 2. స్థితి 3. లయము లు 3 లోనూ దీపానికి అనుభంధం ఉన్నది.

1. దీప కాంతి లో – అంతర్లీనంగా (గమనించి చూస్తే) ఉన్నది సాక్షాత్ పరబ్రహ్మ తేజము.

ప్రతి రోజు భారతీయులు దీపం, ఉదయాన్నే సూర్యోదయానికి ముందే వెలిగిస్తారు.

2. దీపారాధన – అంటారు, అంటే వెలుగును ఆరాధించటం అని అర్ధం.

3. ఋగ్వేద కాలం నుండీ భారత దేశంలో దీపారాధన ప్రారంభమైనది.

4. పుణ్య మూర్తులైన ఋషులు, ఇవన్నీ పద్దతులు నేర్పించి, జీవితం ఎలాగా పారమార్ధికంగా శుభ ప్రదం చేసుకోవాలో జ్ఞానం ప్రసాదించారు. కానీ ఋగ్వేదంలో, వందలాది శ్లోకాలు దీపం గురించి, వెలుగు గురించి, 'లోని' వెలుగు గురించి ఎంతో తెలియ చేశారు. ఋగ్వేద మాతకు కోటి కోటి ఆత్మాంజలులు.